
డప్పుచప్పళ్లతో సభకు తరలి వస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


సభలో నృత్యం చేస్తున్న మహిళలు, యువతులు


రామక్క పాటకు నృత్యం చేస్తున్న మహిళలు

# ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్


సభా ప్రాంగణానికి ఎమ్మెల్యే కోనప్పతో కలిసి వస్తున్న సీఎం కేసీఆర్

బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌లలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్ అయింది. జిల్లాలో అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున వివిధ వాహనాల్లో తరలి వచ్చారు. ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి, ఎమ్మెల్యే కోనప్పతో కలిసి మహిళలు బతుకమ్మలతో తరలి వచ్చి మంగళహారతులతో డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. సభలో ఏపూరి సోమన్న ఆటా పాట ఆదివాసీల వేషధారణలు అలరించాయి. అంతే కాకుండా కొంత మంది బీఆర్ఎస్ అభిమానులు కోవలక్ష్మి చిత్రపటాలతో ఉన్న టీషర్టులు ధరించి నృత్యాలు చేశారు. అలాగే మహిళలు గులాంబీల జండలే రామక్క... పాటకు ఎమ్మెల్యే కోనప్ప నాయకులతో కలిసి నృత్యం చేసి అలరించారు.

– ఆసిఫాబాద్/కాగజ్‌నగర్, నవంబర్ 8


నృత్యం చేస్తున్న కళాకారులు


డప్పుచప్పళ్లతో సభకు తరలివస్తున్న ఆదివాసీలు


కోవలక్ష్మి చిత్రపటంతో ఉన్న ఫ్లెక్సీలు ధరించి సభకు తరలివస్తున్న ఆదివాసీలు, నాయకులు


సభలో పాటపాడుతున్న గాయకురాలు మధుప్రియ, నృత్యం చేస్తున్న కోనప్ప ,విఠల్

## ఎక్సైజ్ అధికారుల దాడులు


రైలులో పట్టుబడిన దేశీదారును చూపిస్తున్న ఎక్సైజ్ అధికారులు

కాగజ్‌నగర్, నవంబర్ 8: కాగజ్‌నగర్ మండలంలోని తుంగమడుగు శివారులో బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. ఈ దాడుల్లో 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 3000 లీటర్ల బెల్లం పానకం ధ్వసం చేసి సదరు వ్యక్తి పై కేసు నమోదు చేశామని స్పష్టం చేశారు. అదేవిధంగా కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్‌లోని రైలులో తనిఖీ చేసి నిషేధిత దేశీదారు బాటిళ్లు, పటిక స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారుల కిషన్, రాజేందర్, కుమార్, మండల్, హుస్సేన్, శ్రావంతి, రవి, మహేశ్వరి పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

కాగజ్‌నగర్, నవంబర్ 8: కాగజ్‌నగర్‌కు చెందిన శుభం సరోజ్‌కు సంబంధించిన వివో 1921 మొబైల్ కాగజ్‌నగర్ నుంచి సీతానగర్‌కు వెళ్లే మార్గంలో పోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితునికి అప్పగించారు. ఈ సందర్భంగా ఈస్గాం ఎస్ఐ రామన్ కుమార్ మాట్లాడుతూ, మొబైల్ పోయినా లేదా దొంగిలించబడిన ప్రతి ఒక్కరూ కూడా త్వరగా స్పందించి సీఈఐఅర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ చేసి పట్టుకోవడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. సీఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేయటకు పోయిన మొబైల్‌లో ఉన్న సిమ్ నంబర్ తో కొత్త సిమ్ తీసుకొని, ఆ మొబైల్ యొక్క ఐఎమ్ఈఐ నంబర్ తీసుకొని దగ్గరలో ఉన్న మీసేవకు వెళ్లి ఆన్లైన్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీంను ప్రత్యేకంగా అభినందించారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి



సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షుడికి వినతి పత్రం అందజేస్తున్న విద్యుత్ కార్మికులు

కాగజ్‌నగర్ ఎస్పీఎం, నవంబర్ 8: తెలంగాణా విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఆసిఫాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని బుధవారం కాగజ్‌నగర్‌లోని విద్యుత్ కార్మిక భవన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత వేమునురి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వం యాజమాన్యం విద్యు త్ సంస్థలోని కార్మికులకు ఈపీఎఫ్ టు జీపీఎఫ్ సమస్యను పరిష్కరించాలని, విద్యుత్ సంస్థలోని కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని కోరారు. ఇక్కడ 1104 యూనియన్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు కే.విలాస్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు సీహెచ్.రమేశ్, జిల్లా కార్యదర్శి వెంకట్, అదనపు కార్యదర్శి మహేందర్, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.